# పదోతరగతి గణితం

## వాస్తవ సంఖ్యలు

**1.** $\sqrt{2}$ ను $\frac{\sqrt{2}}{1}$ అంటే $\frac{p}{q}$, $q \neq 0$ రూపంలో రాయొచ్చు. అందుకే $\sqrt{2}$ ఒక అకరణీయ సంఖ్య అని రంజిత్ అన్నాడు. అతడి వివరణ సరైందా? ఎందుకు / ఎందుకు కాదు?

**Hint:** p, q లు పూర్ణ సంఖ్యలై, $q \neq 0$ అయితే ఆ సందర్భంలో $\frac{p}{q}$ రూపంలో రాసే సంఖ్యలను అకరణీయ సంఖ్యలు అంటారు. రంజిత్ తీసుకున్న సంఖ్యలో 'p' పూర్ణ సంఖ్య అవునో? కాదో? గమనించండి. దాన్ని బట్టి మీ వివరణ రాయండి.

**2.** కింది పటాన్ని పరిశీలించండి.




పటంలోని తప్పులను గమనించారా? తప్పులను సరిచేసి మళ్లీ పటాన్ని గీయండి.

**Hint:** వాస్తవ సంఖ్యల ఉప సమితులను సరైన క్రమంలో గుర్తు తెచ్చుకోండి.

$N \subset W \subset Z \subset Q \subset R$, $Q' \subset R$

Q, Q' లు వియుక్త సమితులు

ఈ వివరాలను తెలియజేస్తూ పటాన్ని సరిగ్గా గీయండి.

**3.** కళ్యాణి కింది మూడు సందర్భాలను పరిశీలించింది.

i) $\sqrt{2}$, $\sqrt{3}$ లు రెండు కరణీయ సంఖ్యలు.

వీటి మొత్తం $\sqrt{2} + \sqrt{3}$ కూడా కరణీయ సంఖ్యే అవుతుంది.

ii) $2 + \sqrt{3}$, $\sqrt{5}$ లు రెండూ కరణీయ సంఖ్యలు. వీటి మొత్తం $2 + \sqrt{3} + \sqrt{5}$ కూడా కరణీయ సంఖ్య అవుతుంది.

iii) $\sqrt{11}$ , $5 - \sqrt{6}$ లు రెండూ కరణీయ సంఖ్యలు. వీటి మొత్తం $\sqrt{11} + 5 - \sqrt{6}$ కూడా కరణీయ సంఖ్యే అవుతుంది.

పై మూడు ఉదాహరణల నుంచి రెండు కరణీయ సంఖ్యల మొత్తం ఎప్పుడూ కరణీయ సంఖ్య అవుతుంది అని కళ్యాణి నిర్ధారించింది. దీనిపై మీ వివరణ ఏమిటి?

**Hint:** పై మూడు సందర్భాల్లో రెండు కరణీయ సంఖ్యల మొత్తం కరణీయ సంఖ్య అని గమనించండి.

★ ఎప్పుడూ ఇలాగే అవుతుందని నిర్ధారించే ముందు, రెండు కరణీయ సంఖ్యల మొత్తం అకరణీయ సంఖ్య అయ్యే అవకాశం ఉందేమో ఆలోచించండి.

★ $2 + \sqrt{3}$ , $2 - \sqrt{3}$ మొత్తం లేదా $5 + \sqrt{6}$ , $5 - \sqrt{6}$ మొత్తం మొదలైన సందర్భాల్లో సమాధానాన్ని గమనించి మీ వివరణ రాయండి.

**4.** రెండు ధన పూర్ణ సంఖ్యల గ.సా.కా., క.సా.గు. వరుసగా A – B లోని మూలకాల సంఖ్యకు రెండురెట్లు, B – A లోని మూలకాల సంఖ్యకు ఆరురెట్లు అయితే వాటి లబ్ధాన్ని రాయండి.

A = {1, 2, 3, 9},

B = {9, 10, 12, 14, 16, 18, 20}

**Hint:** రెండు ధన పూర్ణ సంఖ్యల గ.సా.కా. A – B లోని మూలకాల సంఖ్యకు రెండురెట్లు, క.సా.గు. B – A లోని మూలకాల సంఖ్యకు ఆరురెట్లు అని ఇచ్చారు.

గ.సా.కా. $(a, b) = 2 \times n(A - B)$

క.సా.గు. $(a, b) = 6 \times n(B - A)$

$a \times b =$ గ.సా.కా. $(a, b) \times$ క.సా.గు. $(a, b)$

పైన ఇచ్చిన సమాచారం నుంచి గ.సా.కా. $(a, b) = 6$, క.సా.గు. $(a, b) = 36$ అవుతుంది. వీటి లబ్ధం ధన పూర్ణ సంఖ్యల లబ్ధంతో సమానమవుతుంది.

**5.** "రెండు కరణీయ సంఖ్యల లబ్ధం ఎప్పుడూ కరణీయం కాకపోవచ్చు" మీ జవాబును సమర్థించండి.

**Hint:** 3 వ ప్రశ్నలో రెండు కరణీయ సంఖ్యల మొత్తం ఎప్పుడూ కరణీయ సంఖ్య కాకపోవచ్చు అని చెప్పడానికి ఉదాహరణ ఇచ్చారు.

★ అదేవిధంగా రెండు కరణీయ సంఖ్యల లబ్ధం కరణీయ సంఖ్య కాకపోవచ్చు అని చెప్పడానికి ఉదాహరణను ఇవ్వాల్సి ఉంటుంది.

★ కింది కరణీయ సంఖ్యల లబ్ధాన్ని పరిశీలించి జవాబు రాయండి.

$\sqrt{3}, \sqrt{27}$ , $5 + \sqrt{3}$ , $5 - \sqrt{3}$ మొదలైనవి

**6.** 1000 ను ఘాతాంక రూపంలో రాయండి. దీన్ని సంవర్గమాన రూపంలో వ్యక్తపరిచి, $\log 1000$ ను విస్తరించండి.

**Hint:** మొదట 1000 ను ఘాతాంక రూపంలో రాసి 'a, x ధనపూర్ణ సంఖ్యలై, $a \neq 1$ అయి ఉండి, $a^n = x$ అయితే $\log_a x = n$' నిర్వచనాన్ని ఉపయోగించి సంవర్గమాన రూపంలో రాయండి.

సంవర్గమాన న్యాయాలు:

1) $\log_a xy = \log_a x + \log_a y$

2) $\log_a x^m = m \log_a x$ లను ఉపయోగించి విస్తరించండి.

**7.** ఉపాధ్యాయురాలు $\frac{16}{25}, \frac{2}{15}, \frac{5}{12}, \frac{1}{8}$ లను నల్ల బల్లపై రాసి ఇందులో నుంచి అంతమయ్యే దశాంశం కలిగి ఉన్న అకరణీయ సంఖ్యలను గుర్తించమన్నారు. ఇందిర భాగించకుండానే $\frac{16}{25}, \frac{1}{8}$ లు అంతమయ్యే దశాంశం కలిగి ఉన్న అకరణీయ సంఖ్యలు అని తెలిపింది. ఇందిర భాగహారం చేయకుండానే ఎలా చెప్పగలిగిందో వివరించండి?

**Hint:** n, m రుణేతర పూర్ణ సంఖ్యలు, q యొక్క ప్రధాన కారణాంకాల లబ్ధ రూపం $2^n 5^m$ ఉన్నటువంటి అకరణీయ సంఖ్య $x = \frac{p}{q}$ అయితే, x దశాంశ రూపం ఒక అంతమయ్యే దశాంశం అవుతుంది.

ఈ సిద్ధాంత నిర్వచనం ఆధారంగా $\frac{16}{25}, \frac{1}{8}$ 'q' లబ్ధరూపం $2^n 5^m$ లో ఉందేమో గమనించండి.

**బహుళైచ్ఛిక ప్రశ్నలు**

**1.** కిందివాటిలో అకరణీయ సంఖ్య .....

A) 14.12112111211112 ... B) 14.121221222...

C) 14.12121212... D) 14.121231234...

*జవాబు:* **C**

**2.** 'n' ఏ సహజ సంఖ్య అయినా, $6^n$ అంతమయ్యే అంకె ......

A) 1 B) 4 C) 5 D) 6

*జవాబు:* **D**

**రచయిత: వి. పద్మ ప్రియ**